Schools Colleges
Professional Education
Results

FORECA





ఈనాడు ఏడేడు జన్మల బంధానికి మొదటి అడుగు వేయండి...


# దేశాభివృద్ధిలో శాస్త్రవేత్తలూ భాగస్వాములే

ఏఎన్‌యూ, అక్టోబరు 28 న్యూస్‌టుడే: యువత శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశాభివృద్ధికి పాటుపడాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.ప్రసాద్ వెల్లడించారు. విశ్వవిద్యాలయంలోని జీవసాంకేతిక విభాగం, ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమి సంయుక్తంగా ఈ నెల 27న ప్రారంభించిన యువ శాస్త్రవేత్తల సమ్మేళనం శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు మంచి పరిశోధనలు చేసి దేశానికి పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు పరిశోధనలపై దృష్టి సారించాలని చెప్పారు. ఓఎస్‌డీ శామ్యూల్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు శాస్త్రవేత్తలపై ఆధారపడి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమీ అధ్యక్షుడు ఆచార్య మాధవరావు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలను ఎంతో ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణ కళాశాల మాజీ ప్రిన్సిపల్ నిర్మలామేరి, సమ్మేళనం నిర్వహణాధికారి కె.ఆర్.ఎస్. సాంబశివరావు, కె.సుబ్బారావు, రమణరావు, బసవరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం పలువురికి ఉత్తమ పోస్టర్, ఉత్తమ పరిశోధన పత్రం సమర్పణలో యువ శాస్త్రవేత్తల అవార్డులు అందజేశారు.

**యువ శాస్త్రవేత్త పురస్కార విజేతలు** : విశ్వవిద్యాలయంలోని జీవసాంకేతిక విభాగం, ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువ శాస్త్రవేత్తల సమ్మేళనంలో కొందరికి యువ శాస్త్రవేత్తల అవార్డులను సైన్స్ అకాడమి అధ్యక్షుడు ఆచార్య మాధవరావు తదితరులు ప్రదానం చేశారు. ఉత్తమ పరిశోధన పత్రాలు సమర్పణ కింద లైఫ్ సైన్సెస్‌లో అనిల్‌కుమార్, నరేష్‌కుమార్, భౌతిక శాస్త్రంలో ఎ.శ్రీవాణి, ఎ.దీపిక, రసాయన శాస్త్రంలో ఎం.అమర్‌నాథ్‌రెడ్డి, పి.కోటేశ్వరి, పత్ర సమర్పణలో శాంతిస్, ప్రత్యూషలకు వరుసగా ప్రధమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. భౌతిక శాస్త్రంలో ఎ.అర్లినాజోసఫ్‌కు ప్రత్యేక బహుమతి లభించింది.


ఈనాడు రుచులు

ఈనాడు వసుంధర

పెళ్లిపందిరి ప్రకటనల కొరకు

ఈనాడు క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు క్లిక్